మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 19 డిసెంబరు 2023 | పేజీలు 8

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో సోమవారం యువజనకాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆశాదీప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం లోని గ్రామ పంచాయతీలలో అత్యంత మెజార్టీ ఇచ్చిన గ్రామ పంచాయతీగా తాంద్ర గ్రామం నిలవడంతో ఆశాదీప్ రెడ్డిని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభినందించారు, చిన్న వయసులోనే సేవా కార్యక్రమాలు, పార్టీ పటిష్టత కోసం పనిచేసిన ఆశాదీప్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసలు కురిపించారు, మునుముందు ఇలానే సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చేరువలో ఉండాలని పార్టీ గుర్తించి తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు, కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆశాదీప్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాంద్ర సాయి రెడ్డి, సూదిని రామ్‌రెడ్డి ఉన్నారు.

# చివరి ఆయ.. కటకట



- డి19 కెనాల్ కింద 1500 వందల ఎకరాల మిరప పంట సాగు
- వారబందీ పద్ధతిలో పంట పొలాలకు నిళ్లిస్తామన్న అధికారులు
- చివరి ఆయకట్టకు నీరు అందేనా..
- నెర్రెలిస్తున్న పొలాలు

**పెబ్బేర్ మేజర్ న్యూస్ :** జూరాల డి19 కాలువ కింద చివరి ఆయకట్ట సుగురు, పెంచికలపాడు, బూడిదిపాడు, జనంపల్లి, మిరప పంటకు ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం పంట కాపు దశలో ఉండగా ఆ పంట చేతికందేనా? అని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. గత 8 రోజుల నుంచి నీటి విడుదల నిలిపివేయడంతో డి19 కెనాల్ కింద దాదాపుగా 1500 ఎకరాల మిరప పంట చివరి ఆయకట్ట రైతుల పొలాలు ఎండుతున్నాయి ప్రస్తుతం కొన్ని పొట్ట దశలో ఉండగా మరికొన్ని కాపు దశలో ఉన్నట్లు మరికొందరికి గింజ పట్టాయని ఇప్పుడే నీరు అధికంగా ఉండవలసి ఉండగా ఇరిగేషన్ అధికారులు నీటిని విడుదల చేయకపోవడంతో పంట పొలాలు ఎండుతుండడంతో రైతులు సోమవారం ఉదయం పిజెపి కార్యాలయం ఎస్సీ, ఈఈపై వాదనలకు దిగారు మిరప పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పూర్తి స్థాయిలో పండించుకోవాలంటే జనవరి చివరి వరకు సాగునీరు వస్తే తప్ప పంటలు పండవని రైతులు ఎస్సీ, ఈ ఈ కి తెలపగా అధికారులు రేపటినుండి సాగు నీళ్లు వదులుతామని రైతులకు హామీ ఇచ్చారు, మరోవైపు



మిగతా 2లో

# రిటర్న్ గిఫ్ట్?

- పోలీసులచేత అరాచకాలు
- ఆక్రమణలు, దోపిడీలు
- అవినీతి అక్రమాలు
- నోటి దుల చేతివాటం
- పదవి వచ్చింది చాలనుకుంటారా
- కార్యకర్తల ఆవేదన చల్లారుస్తారా



వస్తున్నా..





తొలి అడుగు ఎలా ఉండనుందో..

ఎన్నికల ఫలితాలు వచ్చి సరిగ్గా పక్షం రోజులు పూర్తయ్యాయి. కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ప్రమాణ స్వీకారాలు గవర్నర్ ప్రసంగం ధన్యవాదాలతో మొదటి అసెంబ్లీ సమావేశాలుతిరిగి బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఇంతకాలం సన్మానాలు సత్కారాలు అసెంబ్లీ సమావేశాలతో ఊపిరి సలపని రీతిలో బిజిగా నేతలు గడిపారు. తిరిగి ప్రారంభమైన సమావేశాలు ముగియగానే అందలం ఎక్కించిన జనాన్ని కలిసేందుకు గ్రామాల్లో తిరిగే షెడ్యూల్ ప్రణాళికలు వేస్తున్నారు నేతలు. ఇదే క్రమంలో పోలింగ్ రోజు సాయంత్రం వరకు గత ప్రభుత్వ కనుసన్నల్లో ఏక పక్షంగా పనిచేసిన చాలా మంది అధికారులు తమపరిస్థితి ఏంటన్న సందిగ్ధంలో రోజులు లెక్క పెడుతున్నారు. చట్టసభలకు వెల్లిన నేతలు చట్టాన్ని అమలు చేయాల్సిన అదికారుల ఆలోచనలు పరిపాలన వైపు దృష్టి సారించేదుకు సన్నద్ధం అవుతుండగా ఓడిన నేతలు వారికార్యకర్తల్లో ఒకరకమైన కాంగ్రెస్ కార్యకర్తల్లో మరోరకమైన ఆసక్తికర చర్చకొనసాగుతుంది. కొత్తగాఎన్నికయిన వారు అభివృద్ధిపై దృష్టి పెట్టాలే తప్ప తమకార్యకర్తలను వేదించ వద్దని, కార్యకర్తలు సైతం కొత్త ప్రభుత్వానికి కొంత సమయం ఇచ్చినతర్వాతే విమర్శలకు పూనుకోవాలని చెబుతుండగా మాజీనేతల మాటలను కార్యకర్తలు పట్టించుకుంటున్న పరిస్థితి కనిపించడంలేదు. ఇంతకాలం ఎదురులేకుండా ఉన్నవారు ఇంకా తమదూకుడు తగ్గించు కోలేక పోతున్నారు. కాగా గెలిచిన నేతల వైఖరి ఏంటో ఇప్పటివరకు స్పష్టం కాకపోయినప్పటికి దెబ్బతిన్న కాంగ్రెస్‌క్యాడర్‌లో మాత్రం ఇంతకాలం తమకు నరకంచూపించిన అధికారులు, బిఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలకు రిటర్న్‌గిఫ్ట్ ఇచ్చితీరాల్సిందేనంటున్నారు. సామాన్యులు మాత్రం కొత్తగా ఎన్నికయినవారు కక్షసాదింపు చర్యలకు పాల్పడకుండా అందర్నీ సమదృష్టితో చూడాలని కోరుతూనే తప్పు చేసినవారికి చట్టపరంగా రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడంసము చితమేనంటున్నారు. రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాల్సిన వారిలో ప్రధానంగా పోలీస్ అధికా రులు, నేతలు వారి కార్యకర్తలు ఉన్నట్లు కూడా చర్చజరుగుతుంది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఒక్కో నియోజకవర్గం నేతలు అదికారులది ఒక్కో తీరుగా ఉంది.

*- నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్*

**ఓడించే యత్నం నుండి వేదింపులదాకా..**

జూపల్లి గెలిస్తే సీనియర్‌గా మంత్రిపదవి దక్కుతుందన్న ఆలోచనతో వనపర్తి, నాగర్ కర్నూల్ తాజామాజీలు నిరంజన్‌రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డిలు జూపల్లి ప్రత్యర్థి అయిన బీరంకు ఆర్థికంగా ఓట్ల రూపంలో సహాయం చేశారన్న టాక్ ఓపన్ సీక్రెట్ బీరం కాంగ్రెస్ తరపున గెలిచి బిఆర్‌ఎస్‌లో చేరిన తర్వాత అదే పార్టీలో ఉన్న

మిగతా 2లో

# సంక్షేమ పథకాల్లో అవినీతిని సహించను

- వనపర్తి ప్రజా భవన్‌కు ఏపార్టీ వారైనా రావచ్చు పనులు చేసుకోవచ్చు
- పది ఏళ్ళ నుంచి వనపర్తిలో పాటించని ప్రొటోకాల్
- పెద్దమందడి మండల సర్వ సభ్య సమావేశాల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తిప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఎవరైనా అవినీతికి పాల్పడుతే సహించేదిలేదని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఘాటుగా చెప్పారు. సోమవారం పెద్ద మందడి ఎంపీపీ రఘుప్రసాద్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొని సభలో సభ్యులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక నుంచి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కాదని, ప్రజాభవన్‌గా మార్చడం జరిగిందన్నారు. ఏ పార్టీ వారైనా రావచ్చు నిర్భయంగా తమ పని చేయించుకోవచ్చన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను అమలు పరుస్తామన్నారు. గత పది సంవత్సరాలుగా వనపర్తి నియోజకవర్గంలో ప్రోటోకాల్ పాటించలేదని ఆయన గుర్తు చేశారు. గ్రామాల్లో ఎస్ఎఫ్‌సి నిధులతో చేపట్టిన పనులకు సంబంధించి ఎంపీడీవోలు ఎంబీలు (మేజర్‌మెంట్‌బుక్)లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వనపర్తి నుంచి పెద్దమందడి వరకు బిటీరోడ్డు నిర్మాణం చేపడతామని ఆయన సభ్యులకు చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అధికారులు

మిగతా 2లో

# కోయిల్ సాగర్ ప్రాజక్ట్ కింద యసంగికి సాగు నీటి విడుదల

## - జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ వెల్లడి




**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కింద 2023-24 యాసంగికి ఇదివరకు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకా రం కాకుండా సవరించిన షెడ్యూల్ ప్రకారం సాగునీటి విడుదల చేసేందుకు అలాగే ప్రాజెక్టు కింద ఆయకట్టు అంతటికి సాగునీరు ఇచ్చే విషయంలో జూరాల ప్రాజెక్టు నుండి అదనంగా ఒక టీఎంసీ నీటిని కోయిల్ సాగర్ కి ఎత్తిపోసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి ప్రభుత్వ అనుమతి వచ్చిన తర్వాత నీటిని విడుదల చేయాలని జిల్లా

## చివరి ఆయ.. కటకట

(మొదటిపేజీ తరువాయి)

జూరాల ప్రాజెక్టులో రోజురోజుకు నీళ్లు అడుగంటి పోతున్నాయని కర్ణాటక ప్రాజెక్టుల నుంచి కనీసం సిఫేజ్ వాటర్ కూడా రావడం లేదని జనపల్లి, పెంచికలపాడు, సుగురు, బూడిదిపాడు, రైతులకు సాగునీరు అందించాలని ఎస్సీ అన్నారు. అయితే వారబంది పద్ధతిన నాలుగు రోజులకు బదులుగా రైతు పంట పొలాలకు మూడు రోజులు సాగునీరు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రైతులు ,కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల్లో అవినీతిని సహించను

(మొదటిపేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులతో పాటు ఎవరైనాఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడిన సహించేది లేదన్నారు. గత పది సంవత్సరాలపాటు వనపర్తి నియోజకవర్గంలో ప్రోటోకాల్ అంటూ లేకుండా పోయిందని వార్డు మెంబర్ మొదలుకొని, సర్పంచ్ మున్సిపల్ చైర్మన్‌ల వరకు ఒకరి ఆదిపత్యంలోని పరిపాలన కొనసాగిందని పరోక్షంగా మాజీమంత్రి నిరంజన్ రెడ్డిని విమర్శించారు. ఇకనుంచి స్థానిక సంస్థలను బలోపేతం చేయడంతో పాటు ప్రజా ప్రతినిధులకు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత కొంతకాలంగా గ్రామలలో ఎస్ఎఫ్‌సీ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో సర్పంచులు, ఎంపీటీసీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన చెప్పారు. ఎస్ ఎఫ్ సి నిధులతో చేపట్టిన పనులకు సంబంధించిన ఎంబీలను అధికారులు ఎంపీడీవో సమన్వయంతో సిద్ధంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వనపర్తి నుంచి పెద్దమందడికి వెళ్లే బిటి రోడ్డు ఇదివరకే రాజనగరం స్టేజి వరకు నిర్మించడం జరిగిందని, త్వరలోనే అక్కడి నుంచి పెద్దమందడి వరకు బిటి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. గతంలో పెద్దమందడి కి ఆర్టీసి బస్సు రాకుండా ఉండేదని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన వారం రోజుల్లోనే పెద్దమందడి మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సును పున ప్రారంభించామని ఆయన తెలిపారు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి ని ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ మండల సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జడ్పిటిసి రఘుపతి రెడ్డి, ఎంపీడిఓ అబ్జాలుద్దీన్, సర్పంచులు వెంకటస్వామి, శ్రీనివాసరెడ్డి, రమేష్ యాదవ్, రాధాకృష్ణ ,జయంతి, సిద్దయ్య తదితరులున్నారు.

## ఓటర్ల సౌకర్యార్థం పలు పోలింగ్ కేంద్రాల మార్పులు

### - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**గద్వాల మేజర్ న్యూస్:** ఓటర్ల సౌకర్యార్థం పలు పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులకు ప్రతిపాదనలు రూపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం ఐడిఓసి కాన్ఫరెన్సు హాలు నందు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వేరే ప్రాంతానికి తరలించాల్సిన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పు, ఓటర్ల సంఖ్య ఆధారంగా ఒకే పోలింగ్ స్టేషన్ లో విలీనం అయ్యే పోలింగ్ కేంద్రాల వివరాలతో కూడిన ప్రతిపాదనలపై రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్షుణ్ణంగా చర్చించారు. 1400 పైగా ఉన్న ఓటర్లు కలిగిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు, కొత్తగా ఏర్పడిన కాలనీల పరిధిలో కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు, రెండు కిలోమీటర్లు అంతకంటే ఎక్కువ దూరంలో పోలింగ్ స్టేషన్లు ఉన్న ప్రాంతాలను గుర్తిస్తూ కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మార్పులు, చేర్పులు జరిగిన పోలింగ్ కేంద్రాల గురించి ఓటర్లకు తెలిసేలా చేయాలనీ సూచించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తావించిన పలు అంశాలపై కలెక్టర్ వారికి అవగాహన కల్పిస్తూ, సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, సి.సెక్షన్ సుపెరిదేంట్ నరేష్, తాసిల్దార్ మంజుల, విజయ కుమార్, రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రిటర్న్‌గిఫ్ట్?

(మొదటిపేజీ తరువాయి)



అందరి చిత్రాలు నావద్ద ఉన్నాయ్

సీనియర్‌నేత అయిన జూపల్లిని బీరం ఓవర్ టేక్ చేసేలా నిరంజన్‌రెడ్డి ప్రభుత్వ కార్యక్రమాలలో పార్టీ అధినేత వద్దా చక్రం తిప్పినవిషయం కూడా తెల్సిందే జూపల్లి ఆయన వర్గానికి చుక్కలు చూపించడంలో మంత్రిగాఉన్న నిరంజన్ రెడ్డి ప్రధాన పాత్ర వహించారు. జూపల్లి వర్గాన్ని వేదింపులకు గురిచేయడంలో పోలీస్ పాత్ర ప్రధానమైంది. ఈ విషయంలో జూపల్లి నాటి పార్టీ అదిస్టానానికి ఫిర్యాదుచేసినా మార్పులేకపోవడం జిల్లా, రాష్ట్రపోలీస్ అధికారులకు పిర్యాదుచేసినా ఫలితంలేకపోవడంతో ఏకంగా ఆందోళనలు చేపట్టడం జరిగింది.

- నేడు సీన్ తిరగ బడింది. జూపల్లి గెలవడమేగాక తన ప్రత్యర్థికి అండదండగా ఉంటూ వచ్చిన మాజీ మంత్రినిరంజన్ రెడ్డి, మర్రిజనార్ధన్ రెడ్డిలు ఓటమి పాలయ్యారు. ఇదే క్రమంలో తిరిగి జూపల్లి మంత్రి కావడమేగాక ముఖ్యమంత్రివద్ద మంచి గుర్తింపు కూడా ఉంది. ఈ క్రమంలో ఇంతకాలం తనను తన కార్యకర్తలను వేదించిన వారి పట్ల జూపల్లి ఎలా రిటర్న్ గిఫ్ట్ ఇస్తాడన్న చర్చ కొనసాగుతుంది.

***నోటి దురద చేతి వాటం..***

అచ్చంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రాష్ట్రంలోనే ఓ ప్రత్యేకత కల్గిఉన్న వ్యక్తి .తరచూ నోటికి చేతికి పనిచెపుతూ పోలీసులను గుప్పిట్లో పెట్టుకుని విపక్ష కార్యకర్తలను వేదింపులకు గురిచేయడంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఇక అధికారులను పూచికపుల్లలా తీసివేసి అవమానించిన ఘటలను కూడాఎన్నో ఉన్నాయి. మాజీ లేఖలతో చాలాకాలంగా ఈ ప్రాంతంలోనే తిష్ట వేసి కూర్చున్న కొందరు పోలీస్ అధికారులు ప్రస్తుత ఎమ్మెల్యేకు బహిరంగంగానే వార్నింగ్‌లు ఇచ్చిన సంఘటనలు కూడా బహిరంగ రహస్యం. ఫాంహౌస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో సైతం ఈ మాజీ ఉండి రాష్ట్రవ్యాప్తంగానే గాక దేశవ్యాప్తంగాకూడా వివాస్పద వ్యక్తిగా గుర్తింపు పొందాడు. ఈయనపై కూడాఎన్నొ ఆరోపణలువచ్చాయి. అందులో ఉన్న నిజానిజాలేంటి ఆ ఆరోపణలపై ఎలాంటి విచారణ ఉంటుంది. గ్రామ స్థాయినుండి పైస్థాయిదాకా తనను తనకార్యకర్తలను దశాబ్దకాలంగా వేదింపులకు గురిచేసిన వారికి ఎలాంటి రిటర్న్ గిఫ్ట్ ఉండబోతుంది అన్నదికూడా నియోజకవర్గంలో ఆసక్తి కరంగా మారింది.

***వేదింపులు వ్యాపార రాజకీయాలు..***

నాగర్‌కర్నూల్‌లో రాజకీయాలు వ్యాపారంగా మార్చడమేగాక అధికారులను గుప్పిట్లో పెట్టుకుని విపక్ష కార్యకర్తలపై తాజా మాజి చేసిన అరాచకాలు ఎన్నో. చేసింది గోరంత ప్రచారం కొండంత అన్నట్లు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన కామన్ అభివృద్ధిని కేవలం తాను మాత్రమే చేసానంటూ పబ్లిసిటీ స్టంట్‌లలలో ఆయనకు మించినవారు లేరన్నట్లు చూపించాడు. ఇక ఆయన అండతో సోషల్ మీడియా వేదికగా సహచర నేతలపై,సామాన్యులపై ,మీడియాపై పెట్టిన దురుసు పోస్టింగ్‌లు దుర్భాషలు అన్ని ఇన్నీ కావు. పోలీసులను ఇంటి జీతగాళ్లుగానే భావిస్తూ వారిని అవమాన పర్చడం ఆయన లేఖలతో పోస్టింగ్‌లకు వచ్చివెల్లిన పోలీస్ అధికారుల మాటల్లో వినాల్సిందే. ఇక్కడి బిఆర్ఎస్‌నేతలు పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలనే గాక అధికార బిఆర్ఎస్‌లో ఉన్న ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి వర్గానికి చెందిన వారిని చిత్ర హింసలు ఇబ్బంది పెట్టారు. పోలింగ్ ముందు రోజు ఏకంగా బిఆర్ఎస్ నేతలు బరితెంగించి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కారుపైన దాడికి దిగడమేగాక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇంటిపై దాడికి కూడా తెగబడ్డారు. కాంగ్రెస్‌లో కల్సిన బిఆర్ఎస్ కౌన్సిలర్ ఇంటిపై కూడా మూకుమ్మడి దాడిచేయడం వారిబరితెగింపుకు నిదర్శనంగా భావిస్తున్నారు.పోలింగ్ ముందు రోజు రాత్రి ఓటర్లకు తన షాపింగ్ మాల్‌లలో పనిచేసే ఉద్యోగులతో పోలీస్‌ల పహారాలో నగదు పంపిణి చేయడం అడ్డుకునేందుకు యత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేయడం జరిగింది. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీని తన గుప్పిట్లో పెట్టుకుని తన స్వంత పనులకు వినియోగించుకునే వ్యక్తులకు మున్సిపాలిటీసొమ్ము దారాదత్తం చేసినట్లు ఆరోపణలున్నాయి.కేసరి సముద్రం ఆక్రమణలు, రైసు మిల్లులలో తన అనుచరుల బ్లాక్ దందా ,ప్రభుత్వానికి చెల్లించాల్సిన బియ్యం చెల్లించకుండానే అక్రమ రవాణా తదితర పాపాల చిట్టా ఎన్నొ విప్పాల్సి ఉందంటున్నారు. ఇక ప్రధానమైంది నల్లమట్టిదందా. ఎవరు ఎన్నిక ఆందోళనలు చేసినా ,నాణ్యతలేని నల్లమట్టిని ప్రాజెక్టుకు వినియోగించేలా చేసి ప్రాజెక్టు నాణ్యతను దెబ్బతీసే విధంగా దబ్బులుదండుకున్నాడన్న ఆరోపణలున్నాయి. నల్లమట్టి తరలింపు విషయంలో ఏ అధికారి విపక్షాలకు సరియైన సమాధానం ఇవ్వకుండా దాపరికంచేసి వేల కోట్లు కొల్లగొట్టారన్న ఆరోపణలు కూడా బహిరంగరహస్యం. వేదింపులు అనుచరులదౌర్జన్యాలు, పోలీసుల అరాచకాలు తదితరఅంశాలపై చట్ట పరిధిలో కొత్త ఎమ్మెల్యే రిటర్న్ గిఫ్ట్ కచ్చితంగా ఇచ్చితీరాల్సిందేనన్నది కార్యకర్తలు మనోభావనగా ఉంది.

- ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి ఓ క్రమ పద్దతిలో ఇవ్వాల్సిన వారికి చట్ట పరిధిలో రిటర్న్ గిఫ్ట్ ప్యాకెట్లు సిద్దం చేస్తున్నాడన్న ప్రచారం జోరుగాసాగు తున్న క్రమంలో మరి నాగర్‌కర్నూల్ కొల్లాపూర్ అచ్చంపేటలలో బరితెగించిన బిఆర్ఎస్ నేతలకు వారి అనుచరులకు, అధికారులకు ఎలాంటిరిటర్న్ గిఫ్ట్ ఇవ్వబోతున్నారన్న చర్చ సామాన్య ప్రజలతోపాటు రాజకీయ వర్గాల్లో కొనసాగుతుంది. గతంలో వారు చేసినతప్పులచిట్టా విప్పి చట్టం చట్రంలో బిగించి కార్యకర్తల్లోని ఆగ్రహం చల్లారుస్తారా లేక తమకు పదవి వచ్చింది చాలులే అంటూ మిన్నకుంటారా అన్న ప్రశ్న సర్వత్రా ఉదయిస్తున్నది.

# కోయిల్ సాగర్ ప్రాజక్టు కింద యసంగికి సాగు నీటి విడుదల

(మొదటిపేజీ తరువాయి)

సాగు నీటి సలహా బోర్డ్ సమావేశం నిర్ణయించింది. అంతేకాక ఉపాధి హామీ పథకం కింద ప్రాజక్ట్ కుడి ,ఎడమ కాలువలలో ని ఒండ్రు మట్టిని, అదేవిధంగా చెట్ల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. సోమవారం ఐడివోసి లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా నీటిపారుదల సలహా బోర్డ్ సమావేశంలో కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద 2023- 24 యసంగికి సాగునీటి విడుదల పై జిల్లా సమావేశం జరిగింది. ముందుగా ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు ప్రస్తుతం కోయిల్ సాగర్ లో ఉన్న సాగునీటి లభ్యత, దానిద్వారా సాగయ్యే ఆయకట్టు,నీటి విడుదల షెడ్యూల్డ్ తదితర వివరాలను సమావేశానికి తెలియజేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, రైతుల సలహాలను తీసుకున్నారు. ముందుగా దేవరకద్ర శాసనసభ్యులు జి .మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద గతంలో మాదిరిగానే ఈ యాసంగిలో సైతం పూర్తి స్థాయిలో సాగునీరు అందించేందుకు జూరాల ప్రాజెక్టు నుండి అదనంగా ఒక టీఎంసీ నీటిని లిఫ్ట్ చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని, అలాగే గతంలోని ఆయకట్టు అంతటికీ నిరందించేలా చూడాలని, జనవరి మొదటి వారంలో నీటిని విడుదల చేసి ఏప్రిల్ మూడవ వారం వరకు నీరిచ్చేలా ప్రభుత్వానికి ప్రతిపాదించాలని సూచించారు. జిల్లా పరిషత్తు చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కోయిల్ సాగర్ కింద యాసంగిలో ఎలాంటి సమస్యలు లేకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరు వచ్చేందుకు జూరాల ప్రాజెక్టు నుండి అదనంగా ఒక టీఎంసీ నీటిని తీసుకొనేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదించాలని ,అదే సమయంలో నీరు వృధా కాకుండా రైతులందరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని ,అందరికీ నీరు అందేలా చూడాలని సూచించారు. కోయిల్ సాగర్ ప్రాజెక్టు పూర్వపు చైర్మన్ ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం 32 ఫీట్ల సాగునీరు ప్రాజెక్టులో ఉందని, ఈ సంవత్సరం సైతం అంతే నీరు ఉన్నందున 4 నుండి 5 తడులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ,అదేవిధంగా కాలువలు ఆధునికరించినందున క్రాస్ రెగ్యులేటరీలు ఏర్పాటు చేయాలని, కోయిల్ సాగర్ ద్వారా మహబూబ్ నగర్ కు 0.36 టి ఎం సి ల నీటిని మిషన్ భగీరథ కింద ఇవ్వకుండా శ్రీశైలం తిరుగు జాలాల నుండి ఇచ్చేలా భవిష్యత్తులో చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశానికి హాజరైన హర్షవర్ధన్ రెడ్డి,అలాగే పలువురు రైతులు మాట్లాడుతూ కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద పాత యకట్టుకు సాగునీరు ఇవ్వాలని, కుడి, ఎడమ కాలువలో పేరుకుపోయిన వండ్రును, చెట్లను తొలగించాలని, అలాగే కుడి కాలువ కింది 3,8 ,19 స్లూయిస్ల లో చెట్లు,ఇతర అడ్డంకులను తొలగించాలని, ఉపాధి హామీ పథకం కింద చెట్లు తీసే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. చిన్న నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ చక్రధరం మాట్లాడుతూ నారాయణపూర్ నుండి ఇన్ ఫ్లో తగ్గిపోతున్నదని, వేసవిలో అసలు ఉండదని, కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద సాధ్యమైనంతవరకు అరతడి పంటలు వేసుకుని త్వరగా యాసంగి ముగించుకుంటే రైతులకు మేలు కలుగుతుందని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్ ,ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, ఇరిగేషన్ ఈ ఈ ప్రతాప్ సింగ్ వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ మాట్లాడుతూ సమావేశంలోచర్చించిన అంశాలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లిన తర్వాత రాష్ట్రస్థాయిలో తీసుకునే నిర్ణయం మేరకు కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద యసంగి నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రాజెక్టు కుడి ,ఎడమల కాలువల కింద వండ్రు, చెట్ల తొలగింపు కై ఉపాధి హామీ కింద చేపట్టేందుకు క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించి అంచనాలు రూపొందించి సమర్పించాలని డిఆర్డిఓ యాదయ్యను ఆదేశించారు. సమావేశంలో నిర్ణయించిన మేరకు ప్రాజెక్టు కింద యాసంగి సాగునీటి విడుదలకు సవరించిన షెడ్యూల్ను ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని, అదేవిధంగా జూరాల ప్రాజెక్టు నుండి అదనపు టిఎంసి నీటిని లిఫ్ట్ చేసే విషయం కూడా ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు ఆర్డిఓ అనిల్ కుమార్ నీటిపారుదల శాఖ అధికారులు ఇతర అధికారులు ఆయకట్టుదారులు రైతులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## వేసెక్టమిపై పురుషులకు అవగాహన



**రాజోలి, మేజర్‌న్యూస్:** పురుషులకు వాసెక్టమి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు ఈ నెల 24వరకు గద్వాల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తారని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ తెలిపారు. మెడికల్ ఆఫసర్ డాక్టర్ మధుబాబు ఆధ్వర్యంలో రాజోలి మండల పరిధిలోని అన్నీ గ్రామాలలో ఏఎన్ఎమ్లు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పురుషులకు వెసెక్టమి గురించి వివరిస్తున్నారు అని ఆయన అన్నారు. పురుషులకు ఎలాంటి కోత, కుట్టులేని ఆపరేషన్ చేస్తారని ఆయన చెప్పారు. వాసెక్టమి ఆపరేషన్ చాలా సులువైనది,సురక్షితమైనది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాశ్, హెల్త్ సూపర్ వైజర్ హెలెన్, హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఏఎన్ఎమ్లు, ఆశా కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

## భగవద్గీత రాష్ట్ర స్థాయి కంఠస్థ పోటీలలో తపోవన్ విద్యార్థి ప్రతిభ



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీలలో తపోవన్ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని అద్విక జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన. సందర్భంగా నిన్న హైదరాబాద్ లోని రామంతపూర్ వద్ద గల ఆరోరా పీజీ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో దేవరకద్ర తపోవన్ పాఠశాలకు చెందిన.అద్విక రాష్ట్ర స్థాయిలో మాధ్యమిక విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. పోటీలలో గెలుపొందిన అద్వికను పాఠశాల ప్రిన్సిపాల్ నిరంజన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా తానా పద్యార్చన వేడుకలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సోమవారం ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో అమ్మా, నాన్న, గురువు ప్రద్యా ర్చన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణవేణి పాఠశాలకు చెందిన 500 మంది విద్యార్థులు అమ్మ శతకం, నాన్న శతకం, గురువుశతకం పద్యాలపై కంఠస్థం చేసి ఒకేసారి సామూహిక గానం చేసి అలరించారు, ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు శ్రీనివాస్, జయ శేఖర్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారుడు బాలాజీసింగ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్లు బాలునాయక్, హుమ్లి హనుమానాయక్, విజయలక్ష్మి, గోరటి శ్రీనివాసులు, రజియా శానవాజ్, లక్ష్మీ చిన్నరామ్ రెడ్డి, ఏజాస్, చందన శ్రీధర్ రెడ్డి, నీరటి పద్మ చిన్న, కోఆప్షన్ సభ్యులు కొట్ల భాగ్యమ్మ, అజ్మత్ సాబెర్ అన్నారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో విదేశాల నుండి వచ్చి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కల్వకుర్తి నియోజకవర్గం లో ఊరు ఊర తిరిగి తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసింది బాలాజీ సింగే అని గుర్తు చేశారు, తెలంగాణ సాధనకు ఆయన పాత్ర ఎంతో కీలకమన్నారు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి విజయంలో ఎంతో కీలక భూమిక పోషించారన్నారు, బాలాజీసింగ్‌కు స్థానిక సంస్థల్లో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలన్నారు, జిల్లా, రాష్ట్ర నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బాలాజీ సింగ్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కౌన్సిలర్ కోరారు.

# ఏకాగ్రతతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

## - కాంగ్రెస్ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు స్కాన్ అండ్ లెర్నింగ్ పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక నాయకులతో కలిసి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో టెక్నాలజీ మారుతున్న సమయంలో ప్రభుత్వ పాఠశాలలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆధునిక పాఠ్యాంశా లలో భాగంగా స్కానింగ్ పాఠ్య పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందన్నారు, స్మార్ట్ ఫోన్ ద్వారా విద్యార్థులు తమసబ్జెక్టులను స్కాన్ చేసినట్లయితే అందులో పూర్తి వివరాలు సమకూర్చడం జరిగిందన్నారు, విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు ఇంటిదగ్గర స్మార్ట్ ఫోన్ ద్వారాస్కాన్ చేయడంతో పాఠ్యాంశం తెలుసుకోవచ్చని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, నాయకులు సతీష్, నిజాముద్దీన్, చంద్రకాంత్ రెడ్డి, మహిళా నాయకురాలు రేష్మా, అనిల్ గౌడ్, పర్వపాకుల శేఖర్, గోపాల్, సైదులు యాదవ్, శ్రీపతి రాజు, బాల్‌రాజు, ఆవ గణేష్, జంగయ్య గౌడ్, శ్రీకాంత్, హాసన్, శేఖర్, నాయకులు శ్రీను నాయక్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ముగిసిన కర్రసాము శిక్షణా తరగతులు



**గద్వాల టౌన్ :** గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన టైక్వాండో కరాటే మాస్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో, కర్రసాము ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ, తమిళనాడు కు చెందిన శ్రీనివాసులు సారథ్యంలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన రెండు రోజుల కర్రసాము శిక్షణా తరగతులు ఘనంగా ముగిశాయి, ఈ శిక్షణా తరగతులలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు, కర్రసాము విద్యలో మెళకువలు నేర్పుతూ రెండు రోజుల శిక్షణా తరగతులను సోమవారం రోజు ఘనంగా ముగించారు, గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి భవన్ లో ఏర్పాటు చేసిన కర్రసాము శిక్షణా తరగతుల కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన సుమారు 150 మంది విద్యార్థులకు కర్రసాము శిక్షణలో మెళకువలు నేర్పుతూ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా టైక్వాండో కరాటే మాస్టర్ శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో మొట్టమొదటి సారిగా ఈ కర్రసాము విద్యాను ప్రారంభిస్తున్నామని అందులో భాగంగా కర్రసాము మాస్టర్ శ్రీనివాసులు సారథ్యంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని, రాబోయే రోజుల్లో విద్యార్థి, విద్యార్థినిలను టైక్వాండో కరాటే లో శిక్షణా ఇచ్చిన విధంగానే కర్రసాము విద్యలో కూడా తీర్చిదిద్దుతామని, అందుకు అనుగుణంగా 17, 18 తేదీలలో రెండురోజుల పాటు స్థానిక వాల్మీకి భవన్ లో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని తెలిపారు, ఈ కార్యక్రమంలో, సీనియర్ టైక్వాండో కరాటే క్రీడాకారులు, శ్రీనివాస్ శెట్టి, రంగస్వామి, రామేశ్వరి, మౌనిక, రషీద్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన కోటి శివలింగాల ప్రతిష్ట మహోత్సవాలు





**కొత్తకోట మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో కోటి శివలింగాల ప్రతిష్ట కార్యక్రమాలు రెండు రోజుల పాటు పాడి గింపు చేసి సోమవారం మొదటి విడత కోటి శివలింగాల ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కోటి శివలింగాల ప్రతిష్టలో పాల్గొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి వచ్చి ప్రతిష్టలో పాల్గొన్నారు. మొదట రుద్రహోమంతో ప్రారంభమై శివకోటి యంత్రాలకు రుద్రపారాయణంతో భక్తులు పూజలు నిర్వహించి తమ స్వహస్తాలతో కోటిలింగాల ప్రతిష్ట నిర్వహించారు. ఇప్పటి వరకు దాదాపు రెండు వందల యాభై మంది భక్తులు ప్రతిష్టలో పాల్గొన్నారని, పవిత్రమైన కోటిలింగాల ప్రతిష్ట కార్యక్రమం మళ్లి రెండవ విడత చైత్రశుద్ద పాడ్యమి ఉగాది పండుగ రోజునుండి ప్రారంభం కానుందని ఆలయ నిర్వహికులు శేఖరయ్య తెలిపారు . అనంతరం భక్తులకు ఆలయకమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## జాతీయ స్థాయికి కరాటే పోటీలకు ఎంపికైన కేజీబీవీ విద్యార్థినీలు



**లింగాల, మేజర్‌న్యూస్:** మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాలలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2023 పోటీల్లో చక్కని ప్రావీణ్యం కనబరిచి జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల కేజీబీవీ ప్రత్యేక అధికారిని శారద, పిఈటి పద్మ హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం విద్యార్థినిలకు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే మాస్టర్ ముఖేష్ ఆధ్వర్యంలో జడ్చర్లలో 17న జరిగిన సౌత్ ఇండియన్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ కరాటే పోటీల్లో 9వ తరగతి చదువుతున్న సునీత, నందిని, చిన్నారి కరాటే పోట్టిలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి మొదటి స్థానంలో విజేతగా నిలిచారు అదే విధంగా 9వతరగతి విద్యార్థిని వసంత కరాటే క్రీడలో రాణించి రెండో బహుమతిని పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల కేజీబీవీ పోటీల్లో పాల్గొని చక్కని ప్రావీణ్యం కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని, విద్యార్థినిలు మెరుగైన రీతిలో ప్రతిభ కనబరచిన విద్యార్థినీలు ఆత్మరక్ష క్రీడైన కరాటేలో మరింత రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయం దగ్గర సోమవారం నాడు నూతన సంవత్సర క్యాలెండర్ను దేవరకద్ర నియోకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంజల్ రెడ్డి మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా .మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు.రాము. చిన్నచింతకుంట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు.దండు వెంకటేష్.దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజన్ కుమార్ రెడ్డి యు. శ్రీనివాసులు.రామస్వామి. రామాంజనేయులు.కోట ప్రదీప్ .ఎద్దుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల గ్రామంలో నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో సాయి ప్రకాష్



**అయిజ రూరల్ న్యూస్ :** జోగులమ్మ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని ఉప్పల గ్రామంలో ఉన్న నర్సరీలను ఎంపీడీవో సాయి ప్రకాష్ పరిశీలించి అక్కడ ఉన్న వన సేవకునికి పంచాయతీ సెక్రెటరీ తులసి కుమార్ లకు మొక్కలను సరైన రీతిలో పెంచాలని నాణ్యమైన విత్తనాలను వాడాలని అలాగే ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా మొక్కలకు నీరు పట్టాలని తెలియజేశారు లేనిపక్షంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మొక్కలు మంచిగా పెరిగితేనే మనం ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉంటామని మొక్కలను ఎవరు కూడా నరకకూడదని ప్రజలకు సూచించారు. సరైన క్రమంలో నర్సరీలను ఉపయోగించుకోవాలని తెలిపారు.

## పాస్టర్లకు బట్టలు, ఆర్థిక సహాయం అందజేత





**తిమ్మాజిపేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న హెూలీషాలేము చర్చిలో సోమవారం గ్రామానికి చెందిన విగల విజయ్ క్రిస్మస్ పండగ సందర్భంగా 15 మంది పాస్టర్లకు బట్టలు ఆర్థిక సహాయం అంద చేశారు. జిల్లా కేంద్రంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న పాస్టర్లకు విగల విజయ్ గత ఐదు సంవత్సరాలుగా పాస్టర్ల దంపతులకు ప్రతి క్రిస్మస్ పండగకు బట్టల ను అందజేస్తున్నారు. అలాగే ప్రతినెల ఆర్థిక సాయం అందిస్తున్నారు. కార్యక్రమంలో హెూలీ శాలెంచర్చిసంగం సభ్యులు ఉన్నారు.

## పోల్కంపల్లి శివారులో హైనా సంచారం



**ముసాపేట మేజర్ న్యూస్ :** మండలం పోల్కంపల్లి గ్రామ శివారు గుట్ట సమీపం పొలాలలో చిరుత పులి తిరుగుతుందని స్థానిక రైతులు మూసాపేట్ మండల ఎస్సై శ్రీనివాస్ తెలియజేయడంతో ఎస్సై ఫారెస్ట్ అధికారులకు తెలిపారు. సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు, బీట్ ఆఫీసర్ శశికళ అక్కడికి వెళ్లి కాలి జాడలను పరిశీలించి చిరుతపులి కాదు హైనా అని నిర్ధారించారు. గుట్ట చుట్టుపక్కల గ్రామస్తులు మీ మేకలు గాని చిన్న లేగ దూడలను గాని పొలాల దగ్గర కట్టేయరాదు జనసంచారం ఉన్న ప్రదేశాలలో ఉంచాలి అని సూచించారు.

# ఆధ్యాత్మిక చింతనను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ - వైభవంగా ధ్వజస్తంభ, గణపతి, నందీశ్వరుల ప్రతిష్ట



**లింగాల, మేజర్ న్యూస్:** సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ కలిసి ఉండాలని అప్పుడే సమాజం పురోభివృద్ధి, మానవ వికాసం సాధ్యమని డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.సోమవారం మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ధ్వజస్థంబ, గణపతి, నందీశ్వరులు, నాగేంద్రుడు తదితర దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన శివాలయంలో పూజలు నిర్వహించారు. దైవచింతనతోనే మానసిక ప్రశాంతత, సంతృప్తి లభిస్తుందని అన్నారు. ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరు అలవరుచుకోవాలని, దైవానుగ్రహం డబ్బుతో రాదని భక్తి భావంతోనే కలుగుతుందని అన్నారు. సమాజంలో రోజురోజుకు భక్తి భావం, ప్రేమానురాగాలు తగ్గుతున్నాయని అన్నారు. భక్తి సన్నగిల్లుతున్నందునే ప్రకృతి కూడా సహకరించడం లేదని అన్నారు. రోజువారి కార్యక్రమాలతో పాటు దైవభక్తి, దేశభక్తి కలిగి ఉండాలని సూచించారు. దైవచింతన అలవరచుకోవడం వల్ల మనిషిలో ఏకాగ్రత వస్తుందన్నారు. ప్రతి ఒక్కరు భక్తిభావంతో సన్మార్గంలో నడుస్తూ మానవ జీవితానికి సార్థకత చేసుకునేందుకు ఆధ్యాత్మిక చింతనతో జీవనం సాగించాలని కోరారు. అంతకుముందు పూజారుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల మధ్య సాంప్రదాయ రీతిలో నిర్వహించిన ధ్వజస్థంబ గణపతి, నందీశ్వరుల ప్రతిష్టాపన కార్యక్రమంలో భక్తులు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రవిశంకర్, వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, సాయి రెడ్డి జగదీష్ ,అచ్యుతారెడ్డి వేణు, స్వామి, ప్రసాద్ సాగర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, పూజారి వెంకటయ్య , భాస్కర్, మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన అయ్యప్ప మహా పడిపూజ

### - అయ్యప్ప సేవా సమితి, గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ భూతనాథ అయ్యప్ప శోభయాత్ర





**కొత్తకోట మేజర్‌న్యూస్:** కొత్తకోట మండలకేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం సుబ్రహ్మణ్య స్వామి షష్టి పురస్కరించుకుని ఏర్పాటుచేసిన మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా మహా ఆర్భాటంగా కొనసాగింది. శ్రీ గోపాలకృష్ణ గురుస్వామిఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఈ యొక్క మహా పడిపూజ కార్యక్రమం ఉదయం 4 గంటలకు గణపతి హెూమంతో ప్రారంభించి స్థానిక అంబా భవాని ఆలయంలో అయ్యప్ప స్వామివారికి అభిషేకించే కలశాలను, సుబ్రమణ్య స్వామికి అర్పించే కావడులను పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడి నుండి మేళ తాళాలు భాజా భజంత్రీలు కోలాటాలు బతుకమ్మలతో శోభాయాత్రగా శ్రీ భూతనాథ అయ్యప్ప అన్నదాన క్షేత్రానికి చేరుకొని అక్కడ గణపతి , సుబ్రమణ్య స్వామి , అయ్యప్ప స్వాము వార్లకు పంచామృతాలతో స్వామివారికి అస్తాభిషేకం నిర్వహించారు. మహా పడి పూజా కార్యక్రమం శ్రీ గోపాలకృష గురుస్వామి చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమం లో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు ధూపం నాగరాజు గురు స్వామి, కమిటీ సభ్యులు పొగాకు అనీల్ కుమార్ , విశ్వనాథం గంగాధర్ , లింగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జోగులంబ సన్నిధిలో సినిమాటోగ్రఫీ ఛోటా కె నాయుడు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** ప్రముఖ అష్టాదశ శక్తి పీఠల్లో ఒకటైన ఐదవ శక్తి పీఠం శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయయాన్ని భారతీయ సినిమాటోగ్రాఫర్ చోటా కె.నాయుడు శనివారం దర్శించుకున్నారు. చోటా కె. నాయుడు (జననం 1962) ఒక భారతీయ సినిమాటోగ్రాఫర్, మాతృ దేవో వంటి చిత్రాలకు తన విభిన్నమైన సినిమాటోగ్రఫీకి ప్రసిద్ధి చెందాడు. భావ, చూడాలని వుంది, మరియు కొత్త బంగారు లోకం నాయుడు ఇండియన్ సొసైటీ ఆఫ్ సినిమాటోగ్రాఫర్స్, సౌత్ ఇండియన్ సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్ మరియు తెలుగు సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్‌లో భాగం. అతను అంజి, కోసం రెండు రాష్ట్ర నంది అవార్డులు అందుకున్నాడు.కొత్త బంగారు లోకం మరియు రెండు అతని సినిమాటోగ్రఫీకి బంగారు లోకం, డమరుకం. తెలుగు, తమిళం కోసం %ఙుూా%గా పని చేస్తున్న భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరియు భారతీయ టెలివిజన్ పరిశ్రమకు ఆయన చేసిన విశిష్ట సహకారం గత 30 మరియు బేసి సంవత్సరాల నుండి ప్రశంసించబడింది.

## విజయవంతమైన గ్రహణ మొర్రి శస్త్ర చికిత్స స్క్రీనింగ్ క్యాంపు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** సమగ్ర శిక్ష, తెలంగాణ మరియు బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో డాక్టర్ ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పట్టణంలోని భవిత కేంద్రం నందు జిల్లా విద్యాశాఖ సోమవారం గ్రహణ మొర్రి శస్త్ర చికిత్సల కొరకు ఉచిత స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో పాల్గొన్న జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు మాట్లాడుతూ, 6 నెలల నుండి 50 సంవత్సరాల వయసు కల్గిన గ్రహణ మొర్రి భాదితులకు బసవతారకం హాస్పిటల్ వారు ఉచిత వైద్య సేవలను అందించడం అభినందనీయమని అన్నారు. శస్త్ర చికిత్స ద్వారా ఎంతో మంది పిల్లలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. అనంతరం విద్యా శాఖ కమ్యూనిటీ మోబిలైజషన్ అధికారి బర్పటి వెంకటయ్య మాట్లాడుతూ, జన్యుపరమైన ఇబ్బంది వల్ల కలిగే ఈ సమస్యకు శాస్త్ర చికిత్సతో చక్కని పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బసవ తారకం హాస్పిటల్ డాక్టర్స్ జోషి, రాజేష్గారు బాధితులకు పరీక్షలు జరిపి, శస్త్ర చికిత్స అవసరమైనటువంటి వారిని గుర్తించి, వారికి శాస్త్ర చికిత్సలు నిర్వహించే తేదిలను తెలియజేశారు. ఈ ఆపరేషన్లను హైదరాబాద్ లోని బసవతారకం ఆసుపత్రిలో బసవతారకం హాస్పిటల్ లో ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర శెట్టి, సమ్మిళిత విద్యా రిసోర్స్ పర్సన్లు ప్రకాష్ , రజవర్ధన్, రాఘవేందర్, రాజేందర్, మంజుల, విద్యార్థులు మరియు వారి తల్లదండ్రులు పాల్గొన్నారు.

## ఉచిత ప్రయాణం వల్ల వీధిన పడ్డాం - ఆటో యూనియన్ జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షులు షేక్ హాజీ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం పేరుతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఆటోలను నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న డ్రైవర్ల ఓనర్ లో వీధిన పడే పరిస్థితి నెలకొందని అప్పీ, బజాజ్, టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ అసోసియేషన్ జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షులు షేక్ హాజీ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రద్దు చేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంవల్ల ఆటోఈ అమ్మాయిలు కట్టుకోలేని దుస్థితికి చేరుకున్నామని, పస్తులతో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, ఆటో డ్రైవర్లకు రోజుకు రూ. 500 చొప్పున నెలకు రూ.15000 ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఇండ్లు లేని ఆటో డ్రైవర్ల కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇప్పించాలని, హెల్త్ కార్డులతో పాటు ఆటో డ్రైవర్ల పిల్లలకు గురుకులాల్లో సీట్లు ఇవ్వాలని కోరుతూ తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీ ధరలకె విత్తనాలు రసాయన ఎరువులు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీ ధరలకే విత్తనాలు రసాయన ఎరువులు మరియు క్రిమిసంహారక మందులు విక్రయించాలని ఏడీఏ సక్రియ నాయక్ అన్నారు.సహాయ వ్యవసాయ సంచాలకులు అల్లంపూర్ డివిజన్ తేదీ 18-12-2023 సోమవారం రోజున అల్లంపూర్ మండలంలోని అందరూ విత్తన రసాయన ఎరువుల మరియు క్రిమి సంహారక మందుల విక్రయ డీలర్లకు బుక్కాపూర్ గ్రామము నందు రైతు వేదిక నందు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి విత్తనాలు ఎరువులు మరియు పురుగుమందులు విక్రయించేటప్పుడు నియమ నిబంధనలు పాటించాలని ఆయన తెలిపారు. రసాయన ఎరువుల చట్టము విత్తన చట్టం మరియు పురుగుమందుల చట్టము అనుసరించి క్రయవిక్రయాలు జరపాలని ఎవరైనా నిబంధనల అక్రమించి క్రయవిక్రయాలు జరిపినచో అట్టి వారి పైన చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది అలాగే లైసెన్స్ పొందిన డీలర్లు విత్తనాలు ఎరువులు, పురుగుమందులను ప్రభుత్వం నిబంధనలు ప్రకారము ఎమ్మార్పీ ధరలకే విక్రయించా లని అల్లంపూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు డీలర్లకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి సిహెచ్ అనిత గారు ఏఈఓ సాయిరాం మరియు వివిధ గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

## శితిలమైన సెప్టిక్ ట్యాంక్ : భయందోళనలో విద్యార్థినిలు



**వీపనగండ్ల (మేజర్ న్యూస్) :** వీపనగండ్ల కేజీబీవీ పాఠశాల నిర్మాణ సమయంలో నిర్మించిన సెప్టిక్ ట్యాంక్ శితిలావస్థకు చేరుకుంది. ఏళ్ల తరబడి సెప్టిక్ ట్యాంక్ దుస్థితి పట్ల అధికారులు. ప్రజాప్రతినిధులు స్పందించక పోవడడంతో నిత్యం విద్యార్థినిలు. సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. సెప్టిక్ ట్యాంక్ కు పెద్ద రంధ్రం పడి ఉండడమే కాకుండ చుట్టూ మట్టి కూలిపాడుతుంది అని విద్యార్థినిలు వాపోయారు. శితిలమైన ట్యాంక్ ద్వారా దుర్వసన వెదజల్లుతుండడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నామని అధ్యాపకులు విద్యార్థినిలు వాపోయారు. పలుమార్లు ఇంజనీరింగ్ అధికారులు అంచనాలు వేస్తున్నారు తప్ప చర్యలు చెప్పట్టడం లేదని పాఠశాల నిర్వహణలో కలుగుతున్న ఇబ్బందులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి అని విద్యార్థులు కోరుతున్నారు.

# పేదలందరికీ కార్పొరేట్ వైద్యం..

- రూ 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకంపై ఆశ వర్కర్లు ప్రజలకు అవగాహన కల్పించాలి
- ఎమ్మెల్యే ను సన్మానించిన ఆశ వర్కర్లు - మోజర్ల పాఠశాల పరిశీలన
- పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** పేదలందరికి ప్రభుత్వం కార్పోరేట్ వైద్యం అందిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చెప్పారు. మేఘారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మెదటి సారిగా సోమవారం పెద్ద మండడి మండలంలోని పలు గ్రామాలను సందర్శించారు. పెద్దమండడి మండలం మద్దిగట్ల గ్రామ ఆశ వర్కర్లు ఎమ్మెల్యే మెగారెడ్డిని శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశ వర్కర్లు క్షేత్రస్థాయిలో విధి నిర్వహణలో భాగంగా పేదలకు వైద్య సేవలు అందించేందుకు విస్తృతంగా పనిచేయాలని కోరారు. ప్రభుత్వం తరపున అందిస్తున్న రూ 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం గురించి గ్రామీణ, పట్టణాల్లో పేదలందరికీ వివరించాలన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆశా కార్యకర్తలు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అదే విధంగా మద్దిగట్ల, మోజర్ల జంట గ్రామాల పాఠశాలలను ఆయన పరిశీలించారు. తాను ఎంపీపీ గా ఉన్నప్పుడు విద్యార్థులకు ట్రై,బిల్లులు ఇప్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల కోరిక మేరకు విద్యార్థులకు షూ ఇప్పిస్తానని చెప్పారు. అదే విధంగా మద్దిగట్ల గ్రామ పారిశుద్ధ్య కార్మికులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతి నిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలి : ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వర రావు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వర్ రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మార్చాల గ్రామంలోని జిల్లా ఉన్నత పాఠశాల లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వర రావు హాజరై మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం లేని సమాజం అధోగతి పాలవుతుందన్నారు. శాస్త్రీయ పురోగతితో ప్రపంచంలోపెను మార్పులు చోటు చేసుకొంటున్నాయని, వాటిని పునికి పుచ్చుకొని భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. విద్యార్థులను ఆ వైపునకు ప్రేరేపించే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రపంచంతో పోటీ పడాలంటే విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకట రమణ, జనవిజ్ఞాన వేదిక జిల్లా సీనియర్ నాయకులు టి, కిషోర్, చంద్రశేఖర్, నెహ్రూ, రిటైడ్ ఎంఈఓ కృష్ణ రెడ్డి, లక్ష్మారెడ్డి,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి




**గండీడ్ మేజర్ న్యూస్:** అభివృద్ధిలో పరిగి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు.సోమవారం గండీడ్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాధవి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గండీడ్, మహమ్మదాబాద్ మండలాలను వికారాబాద్ జిల్లాలో మరియు చార్మినార్ జోన్ లో కలిపేందుకు కృషి చేస్తానని చార్మినార్ జోన్ లోకి మారితేనే నిరుద్యోగుల న్యాయం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని,పెండింగ్ ఉన్న సర్పంచుల నిధులను విడుదల చేస్తామని అన్నారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.సర్వసభ్య సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు గ్రామాలలో నెలకొన్న సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కోరారు.ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు హాజరు కాలేకపోయారు. ఇలాంటి ఘటనలు ప్రతి సర్వసభ్య సమావేశంలో జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతోనే వారు హాజరు కాలేకపోతున్నారని సర్పంచులు అన్నారు. ప్రతి శాఖ అధికారులు హాజరయ్యే విధంగా చూడాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,గండీడ్, మహమ్మదాబాద్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,కేఎం నారాయణ,వివిధ శాఖల అధికారులు,సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పనిచేయాలి : ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు ప్రజల కోసం పనిచేయాలని వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి అన్నారు సోమవారం ఎంపీపీ సంధ్య అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అప్పుడే ఆ ఫలాలు అందరికీ అందుతాయని తెలిపారు అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు ఎన్నికల ముందు చెప్పిన విధంగానే సేవకుడిలా పనిచేస్తానని గుర్తు చేశారు ప్రజా క్షేత్రంలో ప్రజలకు సేవ చేస్తేనే ప్రజలు గుర్తిస్తారని అన్నారు ఎమ్మెల్యే క్యాంపు కాదని ప్రజాక్షేత్రమని అందులో ఏ పార్టీకి సంబంధం లేకుండా ప్రజలు రావచ్చని తెలిపారు 6 గ్యారంటీలు అమలుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు ముఖ్యంగా చిన్నపిల్లలు చదువుకునే అంగన్వాడి సెంటర్ల నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తారని అందుకు భవన నిర్మాణం కోసం ఎస్టిమేట్ వేయాలని సంబంధిత అధికారులకు సూచించారు డి 8 కాలువ నుండి భూములు నష్టపోయిన రైతులు డబ్బులు రాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఎంఈఓపై ఎమ్మెల్యే ఆగ్రహం గోపాలపేట మండల కేంద్రంలోని బండపల్లి పిఎస్ పాఠశాలలో ముక్కిన బియ్యం సరఫరా చేసిందని ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ పైన ఆగ్రహం వ్యక్తం చేశాడు చిన్న పిల్లలకు వంట చేసే బియ్యం పైన ఇంత నిర్లక్ష్యం వహిస్తే ఎట్లా అని ఆవేదన వ్యక్తం చేశాడు ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి జడ్పిటిసి భార్గవి ఎంపీడీవో హుస్సేన్ అప్ప తాసిల్దార్ శ్రీనివాసులు వైస్ ఎంపీపీ శేఖర్ తదితరులున్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ముకురాల, బెక్కర గ్రామాల్లోని నర్సరీలను సోమవారం ఎంపీడీవో ఆంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని నీటిని వృధా చేయకుండా నర్సరీ ని జాగ్రత్తగా పెంచాలని సూచించారు, ఆయన వెంట ఏపిఓ చంద్ర సిద్ధార్థ, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## శ్రీవైష్ణవ వేణుగోపాల్‌కు కాశీ హిందూ విశ్వవిద్యాలయం డాక్టరేట్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం, పీజీ సెంటర్ గద్వాల్ లో తెలుగు అధ్యాపకుడిగా పని చేస్తున్న శ్రీవైష్ణవ వేణుగోపాల్ కాశీ హిందూ విశ్వవిద్యాలయం 103వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా పొందారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసిలోని కాశీ హిందూ విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో తెలుగు సాహిత్యంలో సరస్వతి – పరిశీలన అనే అంశంపై పరిశోధన చేశారు. ఇతనికి డాక్టరేట్ రావటం ప్రకటించడం పట్ల పాలమూరు సాహితి అధ్యక్షులు డా. భీంపల్లి శ్రీకాంత్, డా.భాస్కరయోగి, డా. గుంటి గోపి, గద్వాల పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ డా.చవ్వా వెంకటరెడ్డి, డా. మంగళగిరి శ్రీనివాసులు, డా. గోపీనాథ్ రాథోడ్ తదితరులు చేశారు.

## సమస్యల పరిష్కారానికై పూర్తిస్థాయిలో కృషి - జిల్లా ఎస్పీ రితిరాజ్



**గద్వాల మేజర్ న్యూస్:** శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై పోలీసు శాఖ పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ రితిరాజ్ అన్నారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. బాధితులతో నేరుగా మాట్లాడుతూ వారి సమస్యలను ఓపికగా విని, పరిష్కారానికి ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు ఇతరుల చేత ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే పోలీస్ వారిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూ వివాదాలకు సంబంధించి రెండు, గొడవలకు సంబంధించి రెండు, చీటింగ్ కు సంభందించి రెండు, భర్త వేదింపులకు సంబందించి ఒక్కటి, దొంగతనం కు సంబందించి, ఇతర అంశాలకు సంబంధించి నాలుగు పిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.

## నూతన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన బీసీఐక్యవేదిక నాయకులు



**మక్తల్ రూరల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీసీ ఐక్యవేదిక సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా రామాంజనేయులు గౌడ్ మాట్లాడుతూ.. బీసీల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి.జి.రంగప్ప యాదవ్,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు. కుమ్మరి రాజు, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిలింగం గౌడ్,నారాయణపేట జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ ముదిరాజు, మక్తల్ నియోజకవర్గ కన్వీనర్ సత్యనారాయణ, మక్తల్ నియోజకవర్గ యువత అధ్యక్షులు అశోక్ గౌడ్, మండల కార్యదర్శి.రవికుమార్. పాల్గొన్నారు.

# భూ కబ్జాల ఆరోపణ నిరూపించాలి..

### - ఓడిపోయిన వ్యక్తులపై అంకారం మాటలు సరికాదు - బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గత ఆరునెలల నుంచి భూ కబ్జాల గురించి మాట్లాడటమే తప్ప నేటికి ఎందుకు నిరూపించడంలేదని బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ నిలదీశారు. సోమవారం మాజీమంత్రి నిరంజన్ రెడ్డి నివాస గృహం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కాదు ప్రజా భవన్ అనడమేమిటని ఆయన ఎమ్మెల్యే మేఘారెడ్డి ని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల తరువాత ప్రజా సమస్య లను పరిష్కరించాలేగాని, ఓడిపోయిన వ్యక్తులపై అహకారంతో మాట్లాడటం నీతి బావ్యం కాదన్నారు. అధర్మానికి, ధర్మాన్నికి జరిగిన ఎన్నికలో అధర్మం గెలించిందన్నారు. 30 ఏళ్ల కింద నీ జీవిత ప్రస్థానం ఎక్కడని, ఇప్పుడు ప్రజలు ఆశీర్వదిస్తే ఎమ్మెల్యే అయ్యావన్నారు. వాస్తవంగా కాంగ్రెస్ పార్టీలో మీకు సభ్యత్వం లేదన్నారు. చిన్నారెడ్డి ని ఇప్పటికి కలువకుండా, పార్టీ సీనియర్ నాయకులు పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. భూ కబ్జాలు విషయం లో 6 నెలల నుంచి మాట్లాడుతున్నావ్ ఇప్పటికి ఎందుకు నిరూపించ లేదన్నారు .మా నాయకుడి పై చేసిన ఆరోపణ లను నూరు రోజుల్లో నిరూపణ చేయాలని, లేకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనీమా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నల్ల చెరువు రూ 8 కోట్ల పనులకు రూ 11 కోట్లు తీసుకున్నావని ఆయన ఆరోపించారు. నల్ల చెరువు కట్టకు మట్టి ఎక్కడి నుంచి తీసుకుని వచ్చావో చెప్పాలన్నారు. బుద్దారం లెఫ్ట్, రైట్ కెనాల్ రూ 20 కోట్లు, రూ 60 కోట్లు కు ఎందుకు పెరిగిందన్నారు. మాజీ మంత్రి దగ్గర ఉండి అన్ని పనులు చేసి తిన్నంటి వాసాలు లెక్క పెడుతున్నవన్నారు.మాజీ మంత్రి ని తప్పు దోవ పట్టించి అవినీతి చేసింది నీవు కాదా అన్నారు. ప్రోటోకాల్ ప్రకారంగా క్యాంపు కార్యాలయం ప్రారంభం చేసినప్పుడు అధికారాలు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. విద్య లేదని మేము అనలేదని, విజ్ఞానం లేదఉన్నాయన్నారు.నిరంజన్ రెడ్డి మీద ఇంకో సారి వ్యక్తిగత దూషణలు చేస్తే సహించేది లేదని ఆయన చెప్పారు. ఈసమావేశంలో మార్కెట్ ఛైర్మన్ రమేష్ గౌడు,మున్సిపల్ వైఎస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్. కోళ్ల వెంకటేశ్, యుగంధర్ రెడ్డి,జడ్పీ టీసీ రఘునాథ్ రెడ్డి, ,జాత్రు నాయక్, కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, కంచె రవి, మహేష్, నాయకులు సదుర్ల రమేష్, జహంగీర్, వెంకటయ్య, దేవిశ్రీ ప్రసాద్, నిరంజన్, చంద్రయ్య, ,ఆగుపోగు కుమార్, గంధంశాంతి తదితరులు ఉన్నారు.

## జిటి నారాయణ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### - కొత్తకోట పోలీస్ స్టేషన్లో విద్యార్థి నాయకుల ఫిర్యాదు



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట మండల విద్యాధికారి కృష్ణయ్య, ఎస్సై మంజునాథ్ రెడ్డి, జి టి నారాయణ పాఠశాల కోచింగ్ సెంటర్ హాస్టల్ యాజమాన్యం, ఎల్ జి కాన్సెప్ట్ స్కూల్స్ పై చట్టపరమైన చర్య తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, గ్రాడ్యుయేట్ అసోసియేషన్ సెక్రటరీ భరత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ప్రశాంత్, రాజేష్ తదితర నాయకులు సోమవారం కొత్తకోట పోలీస్ స్టేషన్ లో ఎస్సై మంజునాథ్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త కోట మండలం లోని జి టి నారాయణ పాఠశాల, కోచింగ్ సెంటర్, హాస్టల్, కు విద్య శాఖ అనుమతి లేకున్నా నడుపుతూ విధర్థులను శారీరకంగా, మానసికంగా వేదిస్తూ చదివిన తరగతినే మళ్ళీ మళ్ళీ చదివిస్తూ ఎల్ జి కాన్సెప్ట్ స్కూల్ నుండి 2016 – 2017 విద్య సంవత్సరంలో 4,6,7 తరగతులు చదివినట్లు గా బోగస్ బోనఫైడ్స్ ఇచ్చారని విద్యాశాఖ అధికారులు ఎంక్వరీ చేసి నిర్ధారించి 3 జూలై 2021న సిజ్ చేశారని, మండల విద్యాధికారి కృష్ణయ్య, అప్పటి ఎస్సైనాగశేఖర్ రెడ్డి కి లిఖితపూర్వకంగా జి.టి నారాయణ పాఠశాల కోచింగ్ సెంటర్, ఎల్ జి కాన్సెప్ట్ స్కూల్ పై పిర్యాదు చేశామని తెలిపారు. అప్పటి ఎస్సై నాగశేఖర్ రెడ్డి చర్య తీస్కోకుండా నిర్లక్ష్యం చేసారని, తర్వాత జి.టి నారాయణ పాఠశాల ఎల్ జి కాన్సెప్ట్ స్కూల్ సిజ్ చేసిన గది గోడకుల్చి మరో డోర్ ఏర్పాటు చేసి యధావిధిగా పాఠశాలను చట్ట విరుద్ధంగా నడుపుతున్నారని జిల్లా విద్యాధికారి కి పిర్యాదు చేయగా జిల్లా విద్యాధికారి రవీందర్ కొత్తకోట మండల విద్యాధికారి కృష్ణయ్యను ఎంక్వరీ చెయ్యమని తెలుపగా కొత్తకోట మండలా విద్యాధికారి కృష్ణయ్య ఎంక్వరీ చేసి ఎంక్వరీ రిపోర్ట్ విద్యాశాఖ అధికారులకు ఇవ్వకుండా జి.టి నారాయణ, ఎల్ జి కాన్సెప్ట్ స్కూల్స్ కె వత్తాసుపలుకుతూ 5 నెలలు రిపోర్ట్ దాచిపెట్టారని ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం వనపర్తి జిల్లాలో కలెక్టర్‌కు ప్రజావాణి లో కొత్తకోట మండల విద్యాధికారి కృష్ణయ్య పై క్రిమినల్ కేసు నమోదు చెయ్యాలని ఎంక్వరీ రిపోర్ట్ దాచిపెట్టారని పిర్యాదు చెయ్యగా కలెక్టర్ స్పందించి కొత్తకోట తహసిల్దారుని ఎంక్వరీ చేయమని తెలిపారని అన్నారు. ఆమరుసటి రోజే మండల విద్యాధికారి కృష్ణయ్య 5 నెలల నుండి దాచిన ఎంక్వరీ రిపోర్ట్ ను జిల్లా విద్యాధికారి ఆఫీస్ లో ఇచ్చారని తెలిపారు. తాసిల్దార్ ఎంక్వైరీ లో నిజమని తెలిసినా తర్వాత జిల్లా విద్యాధికారి రవీందర్, మండల విద్యాధికారి కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అప్పటి ఎస్సై నాగశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో సీజ్ చేసారు. జి టి నారాయణ యజమాని నిబంధనలకు విరుద్ధంగా జి.టి నారాయణ, ఎల్ జి కాన్సెప్ట్ స్కూల్ ఎదురుగా మరో రూమ్ లో నడిపించడంతో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కు పిర్యాదు చేయగా మళ్ళీ తాసిల్దార్ ని ఎంక్వరీ కి వేశారు .బోగస్ బోనఫైడ్స్, ఇల్లీగల్ గా నడుపుతున్న స్కూల్స్ పై చర్య తీస్కోకుండా అక్రమాలకు పాల్పడ్డ మండల విద్యాధికారి కృష్ణయ్య, అప్పటి ఎస్సై నాగ శేఖర్ రెడ్డి, జి టి నారాయణ ఎల్ జి. కాన్సెప్ట్ స్కూల్స్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసు లు నమోదు చేసి విద్యార్థులను, వారి భవిష్యత్తును కాపాడాలని లేనిపక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజావాణిలో కలిసి ఫిర్యాదు చేస్తామని వారు అన్నారు.

## మహాలక్ష్మి, మహిళల ఉచిత ప్రయాణం పథకాలను సవరించాలి



**గద్వాల మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి, మహిళల ఉచిత ప్రయాణం పథకాలను సవరించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. తెల్ల రేషన్ కార్డు కలిగిన నిరుపేదల మహిళలకు, అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు కల్గిన పురుషులకు, కూడా ఉచిత ప్రయాణాన్ని కలిగించాలని కోరారు. రూ.లక్ష రూపాయలు జీతం కలిగిన మహిళలకు ఈ పథకము నుండి మినహాయించాలని, దీంతో ఆర్టీసీకి కొంత నష్ట తీవ్రత తగ్గుతుందన్నారు. ఈ పరిమితులు లేకుండా మహిళలకు ఉచిత ప్రయాణం చేయడం ద్వారా రైతు బంధు పథకం మాదిరిగానే ధనికుల కు మేలు జరిగేలా, ప్రభుత్వానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఉచిత ప్రయాణాలలో ఆటో డ్రైవర్లు జీవితాలు రోడ్డున పడ్డాయని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని, అదేవిధంగా ఆటో డ్రైవర్లకు ప్రతినెల రూ.3 వేలు రూపాయలను ఇవ్వాలన్నారు. ఇందులో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నరేష్ మహారాజ్, జిల్లా ప్రచార కమిటీ సభ్యులు లక్ష్మణ్ మహారాజ్, కిషోర్, శివం, నరేష్, నాగర్జున్, భరత్, జోష్ రాజ్, సిద్ధార్థ్ పాల్గొన్నారు.

## దేశం కోసం దానం చేయండి : జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ప్రతి సభ్యుడు దేశం కోసం దానం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అధిష్టానం ఆదేశం మేరకు1380 రూపాయలను విరాళంగా అందించినట్లు ఆయన వెల్లడించారు, 138 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి పార్టీ సభ్యులు రూ. 138 లేదా 1380, 13,800 విరాళాలు అందించేందుకు పార్టీ అధిష్టానం శ్రీకారం చుట్టిందని మిరియాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. విరాళాలు విరివిగా అందించి దేశ అభ్యున్నతి కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. విరాళాలు చెల్లించేందుకు ఆన్లైన్ పేమెంట్ లింకులను నిర్దేశిత వెబ్ సైట్ లో అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## కల్వకుర్తిలో అక్షతల వితరణ కార్యక్రమం

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రమైన అయోధ్య శ్రీరామ మందిరంలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయం నుండి వెంకటేశ్వర దేవాలయం వరకు పవిత్ర అక్షతల వితరణ కార్యక్రమం చేపట్టారు. అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, హనుమాన్ స్వాములచే ఈ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపల్లిలో బోనాల పండగ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలోని పుట్టపల్లి గ్రామంలో బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలందరూ బోనం ఎత్తుకొని ఊరేగింపుగా భక్తిశ్రద్ధలతో మేళా తాళాలతో మంగళ వాయిద్యాలతో, ఊరేగింపుగా అంగరంగ వైభవంగా పుట్టపల్లి గ్రామంలో పండగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు గాండ్ల అన్నపూర్ణ ,వైస్ ఎంపీపీ సభ్యురాలు తుమ్మల సుజాత, పుట్టపల్లి సర్పంచ్ శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు ,ప్రజాప్రతినిధులు, పుట్టపల్లి గ్రామ ప్రజలు ,యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో మంత్రిగా పొన్నం బాధ్యతల స్వీకరణ : శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టిన తర్వాత బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రి పొన్నం ప్రభాకర్ ను శాలువా కప్పి సత్కరించారు. ఎమ్మెల్యేతో పాటు పీసీసీ కల్లుగీత సంఘం అధ్యక్షుడు నాగరాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

## సిఎం సహాయ నిధికి విరాళం ఇవ్వడం అభినందనీయం



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రతి సంవత్సరం తనకు వచ్చే ఆదాయం లో సిఎం సహాయ నిధికి విరాళం ఇవ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రశంశించారు. సోమ వారం కలెక్టర్ చాంబర్ నందు జి. కాంతా రెడ్డి, రిటైర్డ్ టీచర్, వడ్డేపల్లి మండలం, కోయిల్ దీన్నే గ్రామానికి చెందిన నివాసి, రెండు లక్షల రూపాయల డిమాండు డ్రాఫ్టు ను సిఎం సహాయ నిధికి విరాళంగా జిల్లా కలెక్టర్ కి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి సంవత్సరం మీకు వచ్చే ఆదాయం లో విరాళం ఇవ్వడం సంతోషమని అభినందనలు తెలిపారు.

## బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలి - జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పని చేస్తుందని, బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి చెప్పారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన ప్రజా ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడారు. పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదు దారులు సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకో వలసిందిగా ఆమే సూచించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని, చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆమే ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 10 పిర్యాదులు అదాయి. భూతగాధలకు సంబంధించి 3, పరస్పర గొడవలకు 6, భార్యాభర్తల గొడవల సంబంధించి 1ఫిర్యాదులు వచ్చాయి.

# శక్తిపీఠంకు మహర్దశ

## - సీఎం రేవంత్ రెడ్డి హామీతో ఆలయాలకు పూర్వ వైభవం
## - గతంలో రూ 100 కోట్ల హామీతో కెసిఆర్ పై విసిగి చెందిన తెలంగాణ ప్రజలు
## - ఈ పాలకమండలిలో ఆలయాలకు పూర్వవైభవం లభించేనా?





**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠంగా శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి ఆలయాలకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జోగులాంబ అమ్మవారి బాల బ్రహ్మేశ్వర స్వామి తొమ్మిది నవబ్రహ్మ ఆలయాలకు నిలయమైన ఈ ప్రాంతంలో 101 శివలింగాలుగా వీ రాజులుతున్న ఈ ప్రాంతానికి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి చేస్తారని సంకల్పం అల్లంపూర్ ప్రజలతోపాటు తెలంగాణ రాష్ట్రం కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో అమ్మవారి స్వామి వారి భక్తులు కోటిలింగాలకు నిలయమైన కోటి ఒక్క మొక్కులతో ఎదురుచూస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠంగా విరాజల్లుతున్న జోగులాంబ అమ్మవారి ఆలయాలకు 100 కోట్లు కేటాయిస్తాన్ అన్న కెసిఆర్ మాటలు భక్తులకు తూట్లుగా ఉన్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనే అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో ఏకైక శక్తి పీఠంగా జోగులాంబ అమ్మవారికి ఇచ్చిన హామీని అప్పటి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అమ్మవారికి స్వామివారికి మోసపూరిత మాటలు చెప్పి భక్తులకు మాయమాటలతో మభ్యపెట్టడం జరిగిందని భక్తులు వారిపై మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆదేశాలతో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గం లో గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టడం జరిగిందని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఏకైక శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారి ఆలయాలకు పెద్దపీట వేసి ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించి అప్పటి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల మాటలు భక్తుల కోరిక మేరకు తూటలు ఇబ్బంది కలవకుండా ఆలయాల అభివృద్ధి కొరకు ఆలయాల అభివృద్ధి కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రజలు మరియు తెలంగాణ కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న అమ్మవారి స్వామి వారి భక్తులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. ఆలయాలు అభివృద్ధి చెందుతాయని ఎదురు చూస్తున్న భక్తులు?... 18 శక్తి పీఠాలలో ఏకైక శక్తిపీఠంగా తెలంగాణ రాష్ట్రంలోని విరాజుల్లుతున్న జోగులాంబ అమ్మవారు బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అమ్మవారి ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి యాదాద్రి మాదిరి ఆలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తారని ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రిగా చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులను కేటాయించి ఆలయాలను అభివృద్ధి చేస్తారని వేలమంది భక్తులు ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ముఖ్యమంత్రులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన వారు అమ్మవారి ఆలయాలకు ఎలాంటి నిధులు చేపట్టకపోవడం చాలా విడ్డూరమని భక్తులు వారిపై అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో దేవాదాయ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన అప్పటి మంత్రులు కేవలం ఆలయాల ప్రాంతాలలో విలేకరుల సమావేశంలో చెప్పడం తప్ప ఎలాంటి నిధులను కేటాయించకపోవడం శోచనీయం.

**ప్రస్తుత దేవాదాయ శాఖ మంత్రి నిధులను కేటాయించిన?...** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోని గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారి ఆలయాలకు ప్రస్తుతం దేవాదాయ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన మంత్రి ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి ఆలయాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించే నాని కోటి ఒక్క లింగాలకు నిలయమైన ఈ ప్రాంతంలో అటు దేవాదాయ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన మంత్రికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి తెలంగాణ ప్రజలు కోటి ఒక దండాలతో ఎదురుచూస్తున్నారు. త్వరలోనే ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రిని కలుస్తాం.. అష్టదశ శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారి ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా త్వరలోనే ప్రస్తుత ముఖ్యమంత్రిని ఆలయ పాలకమండలి ప్రధాన అర్చకులతో కలుస్తాము. ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించే విధంగా ప్రస్తుతం దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సీఎంతో కలుస్తాం.



**ఆలయాలను దర్శించుకోవాలని సీఎం దృష్టికి తీసుకు వెళ్ళాం...** ఆలయ ప్రధాన అర్చకుడు డిండిగల్ ఆనంద్ శర్మ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆదివారం రోజు రాష్ట్రంలోని ఉన్న పలు ఆలయాల ప్రధాన అర్చకులతో కలిసి ముఖ్యమంత్రి పలు సమస్యలపై వివరించాం. నవంబర్ 20వ తేదీన రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆలయాలకు వచ్చారు అందులో భాగంగా ఆలయాలను దర్శించుకోవాలని తెలిపాము.

– ఆలయ ఈవో పురేందర్ కుమార్.

# కేసులలో పారదర్శకంగా విచారణ చేపట్టాలి

## - నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచాలి - జిల్లా ఎస్పీ రితి రాజ్



**గద్వాల మేజర్ న్యూస్ :** వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు పారదర్శకంగా విచారణ చేపట్టి ఆయా కేసులలో నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ పోలీసు అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు సర్కిల్ వారిగా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నెల వారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల పూర్తి అయినందున పోలీస్ అధికారులు వ్యవస్థీకృత నేరాల పై దృష్టి పెట్టాలని , నమోదు అయిన ప్రతి కేసులో పారదర్శకమైన లోతైన విచారణ చేపట్టాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ల వారిగా గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలను, యుఐ కేసుల వివరాలను పరిశీలించారు. గ్రేవ్ కేసులలో యూఐ లో ఉండడానికి గల కారణాలను పరిశీలించి కేసులను చేదించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఎస్సి, ఎస్టీ కేసుల వివరాలను, నమోదు అయిన పోక్సో కేసు వివరాలను పరిశీలించి ఆయా కేసులలో శిక్షల శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాంటేస్టేడ్ కేసులు కోర్టు ట్రయల్స్ నడిచే సమయంలో సాక్షులను పకడ్బందీ గా బ్రీఫ్ చేస్తు ఎప్పటికప్పుడు కేసులకు సంభందించిన విషయాలను బాధితులకు అప్డేట్ చేస్తూ కేసుల లో నిందితులకు పడే శిక్షల శాతాన్ని మరింత పెంచాలని సూచించారు.గత నెలలో కొన్ని కేసులలో నిందితులకు శిక్షలు పడగ సంబంధిత ఎస్సై లను, కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు. అలాగే మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలు అయిన పొక్సొ కేసులలో కుడా నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలని సూచించారు. దొంగతనాల కేసులను చేదించడం లో పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకు తగిన ప్రణాళిక రచించి ముందుకెళ్లాలని ఆదేశించారు. దొంగతనాల కేసులలో నిందితులను లోతుగా విచారించాలని , వీలైనంత త్వరగా అయా కేసులను చేదించాలని ఆదేశించారు. అందుకు సిసి కేమరాలను పరిశీలించాలని అలాగే ఎక్కడైనా పని చెయ్యని సిసి కెమెరాలను వెంటనే రిపేర్లు చేయించి నిఘా కోసం ఏర్పాటు చెయ్యాలని సూచించారు. ఆయా కేసులకు సంబందించి ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్, అరెస్ట్ లు పెండింగ్ లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులు పై వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెల లో నిర్వహించబోయే లోక్ అదాలత్లో రాజీ పడేందుకు అవకాశం ఉన్న కేసులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్పీ వేంకటేశ్వర్లు, డీసీ ఆర్బి ఇన్స్పెక్టర్ శివ కుమార్, గద్వాల, శాంతినగర్ సి.ఐలు శ్రీనివాస్, శివ శంకర్లు, గద్వాల సి.ఐ చంద్రశేఖర్, శాంతినగర్ సి.ఐ శివ శంకర్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, ఐటి సెల్ ఎస్సై రజిత తదితరులు ఉన్నారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టుకి దరఖాస్తు ఆహ్వానం

**మానవపాడు మేజర్‌న్యూస్:** వడ్డేపల్లి మునిసిపాలిటీ కేంద్రంలోని శాంతినగర్‌లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023 -24 విద్యా సంవత్సరానికి బోధించుటకుగాను అర్హత గల గెస్ట్ లెక్చరర్ కెమిస్ట్రీ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమోహన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీజీలో ఎస్సీ, ఎస్టీలకు 50% శాతం ఇతరులకు 55% శాతం ఉత్తీర్ణత కలిగి ఉండి,పి హెచ్ డి,నెట్,సెట్ అర్హత కలిగి బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీ గురువారం సాయంత్రం 05.00 గంటల్లోగా దరఖాస్తు లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాంతినగర్ లో సమర్పించాలని ఆయన తెలిపారు. 22వ తేది శుక్రవారం రోజు ఉదయం 11.00 గంటలకు ఎంఏఎల్ డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గద్వాల్ లో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇంటర్వ్యూ కి వచ్చే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లతో హాజరుకగలరని కోరారు.

## డీసెట్ -2023లో ప్రవేశమునకు ఈ నెల 22 నుండి 27 వరకు వెబ్ ఆప్షన్స్ గడువు

### - డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ మేరాజుల్లా ఖాన్

**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** డిఈడి,2023-25 విద్యా సంవత్సరమునకు సంబంధించి మొదటి సంవత్సరంలో తెలుగు, ఆంగ్లము. ఉర్దూ మాంధ్యములో అడ్మిషన్ కొరకు, ధృవపత్రముల పరిశీలన చేసుకున్న అభ్యర్థులు వెబ్ ఆప్షన్ పెట్టుకొనుటకు డిశెంబర్ 22 నుండి డిశెంబర్ 27 వరకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవాలని. ధృవపత్రముల పరిశీలనకు హాజరు కాని అభ్యర్థులు వారి వారి ధృవపత్రముల పరిశీలన చేసుకొనుటకు డిశెంబర్ 20న జిరాక్స్ ప్రతులతో అవకాశముందని డ్కెట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ మేరాజుల్లా ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి సమాచారం కొరకు 9949993714కు ఫోన్ ధ్వారా సంప్రదించాలని కోరారు. ధృవపత్రాల పరిశీలనకొరకు గతంలో హాజరు కాని విద్యార్థులు డిశెంబర్ 20న మహబూబ్‌నగర్‌లోని డ్కెట్ కళాశాలలో హాజరుకావాలి. డీసెట్ -2023లో ఉత్తీర్ణతా ర్యాంకు సాధించి డిఇడి. డిపిఎస్ఇ కోర్సుల కొరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చిన విద్యార్థులు డిశెంబర్ 22 నుండి డిశెంబర్ 27 వరకు గడువు వుందని తెలిపారు. డిశెంబర్ 30న మెరిట్ ఆధారంగా రిజర్వేషన్ ఆధారాంగా అభ్యర్థులకు సీట్లు కేటాయించబడునని తెలిపారు.

## డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ కోర్సుల పరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోండి

### - డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** డ్రాయింగ్, టైల రింగ్, ఎంబ్రాయిడరీలో లోయర్ అండ్ హైయర్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా యందలి 7వ తరగతి ఎగ్జామినేషన్లో ఉత్తీర్ణత సాధించిన వారు లోయర్ గ్రేడ్ టెక్నికల్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని, లోయర్ గ్రేడ్ టెక్నికల్ పరీక్ష లేదా లోయర్ గ్రేడ్కు సరిసమానమైన టెక్నికల్ పరీక్ష పాసై వారు సంబంధిత గ్రేడ్లో హైయర్ గ్రేడ్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 2024 సంవత్సరం ఫిబ్రవరిలో నిర్వహించే పరీక్షకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ పరీక్షలకు హాజరు కావాలనుకునే అభ్యర్థులు www. bse. telangana.gov.in అను వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డౌన్లోడ్ చేసిన వెబ్ దరఖాస్తులను జిల్లా విద్యా అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాలు అండ్ బోర్డులు జారీ చేసిన ఉత్తీర్ణత సర్టిఫికెట్లు కలిగిఉన్న అభ్యర్థులు అకడమిక్ లేదా టెక్నికల్ క్వాలిఫికేషన్లు ఉన్న వారు తెలంగాణ, హైదరాబాద్లోని ప్రభుత్వ పరీక్షల నుండి ముందస్తు అనుమతిని తీసుకోవాలని తెలిపారు. ఈనెల 29వ తేదిలోపు జిల్లా విద్యాధికారులకు డ్రాయింగ్ లోయర్ రూ 100లు, హైయర్కు రూ 150 లు, వెబ్ అప్లికేషన్ ఫారమ్లను అందజేయాలన్నారు. టైలరింగ్ లోయర్ రూ.150లు, హైయర్ రూ.200లు, లెట్ రూ. 50లతో జనవరి 5వ తేదిలోపు ఫీ చెల్లించిన మరుసటి రోజు ఆన్లైన్లో సమర్పించిన దరఖాస్తు ఫారమ్ను డిఇఓ కార్యాలయం నాగర్ కర్నూల్ నందు సమర్పించాలని డిఈఓ తెలిపారు.

## ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్‌బాడీస్) సంచిత్ గాంగ్వార్ అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ఐ.డి.ఒ.సి. ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావుతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ రోజు మొత్తం (49) ఫిర్యాదులు వచ్చినట్లు తెలియజేసారు. అంతకు ముందు వనపర్తి జిల్లాకు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గా నియమితులు అయి శనివారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఈరోజు ఉదయం జిల్లా అధికారుల సంఘం తరపున అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ కు మొక్కను అందజేసి స్వాగతం పలికారు.

# అందరికీ అండగా ఉంటా...

### - ఏ సమస్య వచ్చినా ధైర్యంగా ఎదుర్కొందాం - అప్పుడే గ్రామాల్లో కరెంటు కోతలు

### - మాజీమంత్రి వి శ్రీనివాస్ గౌడ్




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని వారందరినీ కాపాడుకుంటానని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ సమస్య వచ్చినా దీటుగా ఎదుర్కొని పోరాడడం అని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలు ఏకం అయ్యాయి. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో కలిసి పనిచేసి కాంగ్రెస్ గెలుపుకు బిజెపి పార్టీ దోహద పడిందని పేర్కొన్నారు. అమలుకు సాధ్యం కానీ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడంతో ప్రజలు నమ్మి ఓట్లు వేశారని వారి బండారం మూడు నెలల్లో తేలిపోతుందన్నారు. గ్రామం లో ఇప్పటికే కరెంటు లేదని జనాలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రైతు బంధు పడక పోవడంతో రైతులు ఇబ్బంది పేర్కొంటున్నారు ఇలా ప్రతి ఒక్కటి ప్రతి ఒక్క వర్గం కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. త్వరలోనే ప్రభుత్వ పనితీరు పూర్తిగా ప్రజలకి తెలిసివస్తుంది. కార్యకర్తలు, నాయకులు బెదిరింపులకు భయపడవద్దు, అందరం కలిసి వాటిని ఎదుర్కొందాం అన్నారు. గతంలో ఎవరిని ఇలా మనం ఇబ్బంది పెట్టలేదు. పార్టీ నాయకులకి.. కార్యకర్తలకి ఏం సమస్య వచ్చిన వారికి అండగా ఉంటా గ్రామ స్థాయి నుంచి పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు పార్టీ నాయకులు.. కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే, సహించేది లేదని హెచ్చరించారు. తప్పుడు కేసులు.. బెదిరింపులకు అసలు భయపడవద్దు. అందరం కలిసి ఎదుర్కొందాం అన్నారు. త్వరలో పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తాం తెలిపారు. ఈ సమావేశం లో మాజీ మంత్రి చంద్ర శేఖర్, హన్వాడ మండల ఎంపీపీ బాలరాజ్, జడ్పీటీసీ విజయ, మండల్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, వైస్ ఎంపీపీ లక్ష్మి మోహన్, జిల్లా రైతు కమిటీ డైరెక్టర్ కొండ లక్ష్మయ్య, మూడ డైరెక్టరు కొండ బాలయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకటయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ నరేందర్ , మాజీ ఎంపీపీ కృష్ణయ్య గౌడ్ , సీనియర్ మండల్ రైతు కమిటీ అధ్యక్షులు రాజు యాదవ్, మండల్ సర్పంచుల సంఘం అధ్యక్షులు బాలాగౌడ్, ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షులు చెన్నయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అన్వర్, మండల్ కో ఆప్షన్ నెంబర్ మన్నన్, పార్టీ ప్రధాన కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జడ్పీ ఛైర్మన్







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** పెద్ద మందడి మండలం మనిగిళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సోమవారం జిల్లా జడ్పీ ఛైర్మన్ లోక్ నాథ్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల గదుల, వంట శాల, ఆవరణను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ చదువు జీవితాలను, మన ఆర్థిక పరిస్తితిని, మనపై మనకి నమ్మకాని కలిగిస్తుందని చెప్పారు. ముఖ్యంగా మన మాట తీరు, నడవడిక, వేష దారణ మార్చేస్తుందని ఆయన విద్యార్థులకు చెప్పారు. చదువు మనకు పట్టుదల, ఆత్మ విశ్వాసం కలిగేల చేస్తుందని, ఆదేవిధంగా మన ఊరు, మన బడి లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, హాజరు నమోదు కొనసాగింపు ఉండాలన్నారు. దశలవారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి , అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలిక వసతుల ఏర్పాటుకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలలకు మంచి పథకం రూపొందించబడిందన్నారు. రాబోయే భవిష్యత్తు అంతా యువత పైనే ఉందని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, రాబోయే రోజులలో విద్యా, వైద్యం పూర్తిగా ఉచితమవుతుందని ఆయన చెప్పారు. టీచర్స్ అంతా కోఆర్డినేషన్ తో ఉండాలని, విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. మనిగిల్ల హైస్కూల్లో మరుగుదొడ్ల కోసం ఎస్ఎంసి ఛైర్మన్ ద్వారా అంచనా విలువలు పంపితే డబ్బులు త్వరగా మంజూరు చేస్తామని తెలిపారు. పెద్దమందడి హై స్కూల్ లో సంప్ మోటార్ రిపేర్, తాగు నీటి నల్ల పైపుల మరమ్మత్తు లకు సంబంధిత ఎస్ఎం సి ఛైర్మన్, పంచాయతి కార్యదర్శులకు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ ఛైర్మన్ గంధం నాగరాజు, పాఠశాల ప్రధానోపధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గువ్వల అరెస్ట్ వెనక కాంగ్రెస్ పార్టీ హస్తం లేదు

### - గువ్వల బాలరాజు డ్రామాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరు - త్వరలో అచ్చంపేట ప్రజా భవన్‌లో ప్రజావాని నిర్వహిస్తాం

### - డీసీసీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అచ్చంపేటకు వస్తున్న క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నన్ను అరెస్ట్ చేపించారు అని తప్పుడు ఆరోపణ చేస్తున్నారనీ అందులో ఏమాత్రం వాస్తవం లేదు అని డీసీసీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు అచ్చంపేట పట్టణంలోని ప్రజా భవన్ క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన గువ్వల బాలరాజు తన అధికార మదంతో అంగవలంతో సొంత పార్టీ నాయకులతోపాటుగా , సామాన్య ప్రజలను తన ఇష్టాను రీతిగా వ్యవహరిస్తూ భౌతిక దాడులకు దిగడం జరిగింది మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నల్లమల్ల ప్రాంతంలో ఉన్నటువంటి వనరులన్నిటిని కూడా పూర్తిగా కోల్లగొట్టి అక్రమ సంపాదనకు తెరలేపించాడు ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజే రేవంత్ రెడ్డి గెలిచిన సందర్భంగా కార్యకర్తలు అందరూ సమన్వయంతో ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. నియోజకవర్గ ప్రజలకు ఇంకా గువ్వల బాలరాజు పైన కోపం పోలేదు కాబట్టి ఇప్పుడిప్పుడే అచ్చంపేటకు రావద్దని పోలీస్ డిపార్ట్మెంట్ కూడా విజ్ఞప్తి చేశారు అయినా పెడచెవిన పెట్టకుండా రావడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేశారు. నువ్వు ఎన్ని ప్రయత్నాలు చేసినా నిన్ను అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు తిరస్కరించారు కాబట్టి ఇప్పటికైనా పద్ధతి మానుకొని ఒక ప్రతిపక్ష నాయకుడిగా సలహాలు సూచనలు ఇస్తే బాగుంటదనీ తెలిపారు అదే విధంగా త్వరలో అచ్చంపేట ప్రజా భవన్ లో ప్రతి వారం ప్రజా వాని నిర్వహిస్తాం అని నియోజక వర్గ ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు కార్యక్రమంలో అడ్వకేట్ రాజేందర్. గిరి వర్ధన్ గౌడ్.గోపాల్ రెడ్డి. నర్సింహ రెడ్డి. కోయ్యల శ్రీనివాసులు. శ్రీనివాస్ రాథోడ్. అంజి. అజయ్ యాదవ్ . రాహుల్ రెడ్డి. సంతోష్.తదితరులు పాల్గొన్నారు.